జెడ్పీటీసీ నిధులతో బోరు మోటర్ ప్రారంభం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని ఖమ్మంపల్లిలో గల శివాలయ ప్రాంగణంలో జెడ్పీటీసీ నిధులతో మంజూరైన తాగునీటి బోరు మోటర్‌ను జెడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కృషితో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జెడ్పీ చైర్‌పర్సన్ మంజూ శ్రీ జైపాల్ రెడ్డిల చొరవతో జెడ్పీటీసీ నిధులు మంజూరు అయ్యాయన్నారు. పది రోజుల క్రితం జరిగిన గ్రామ సభలో బోరు మంజూరు చేయాలని గ్రామస్తులు తన దృష్టికి తీసుకురాగా.. నాడు ఇచ్చినమాట ప్రకారం బోరు పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, ఎంపీటీసీ తక్కడపల్లి శివలీల-మల్లన్న, సర్పంచ్ ఎండి జాస్మిన్- గుడ్డుపటేల్, ఉప సర్పంచ్ తుడుం శాంతమ్మ సుభాష్, రైతుబంధు అధ్యక్షుడు యాదయ్య గౌడ్, మండల రైతు బంధు సమితి డైరెక్టర్ గాండ్ల నరేష్, మాజీ ఉపసర్పంచ్ తుడుం దుర్గయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాణయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 10 ఏప్రిల్ 2023

ప్రజాసేవయే పరమావధిగా ముందుకు..



నవతెలంగాణ-జిన్నారం

గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులతో పాటు.. తన సొంత నిధులతో ప్రజా సేవనే పరమావధిగా ముందుకు సాగుతున్నట్టు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఊట్ల మధిర గ్రామం దాది గూడెంలో రూ.మూడు లక్షల 50వేల సొంత నిధులతో ఏర్పాటు చేయించిన బోరును ఆదివారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్,సర్పంచ్ ఆంజనేయులు,మాజీ సర్పంచ్ శివరాజ్, వెంకటరామిరెడ్డి, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

బంజారా ధాబా ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామ హైవే రోడ్డులో గ్రామానికి చెందిన సంగన్న నూతనంగా ఏర్పాటు చేసిన బంజారా దాబా ఓపెనింగ్ ప్రారంభోత్సవంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మహా రెడ్డి విజయపాల్‌రెడ్డి హాజరై తర్వాత నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంగన్న విజయపాల్ రెడ్డిని శాలువాతో సన్మానించి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆగనికుంటతాండా గ్రామ సర్పంచ్, బీజేపీ నిజాంపేట మండల ఇన్చార్జి బాబ్యా నాయక్, చైర్మెన్ సంగారెడ్డి, సంఘన్న, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ పండుగ



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపాలిటీలోని స్థానిక చర్చిలో, బస్తీలోని పెనుయేలు ప్రార్థనా మందిరంలో పాస్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించారు. ఈ ప్రార్థనలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన్ను చర్చి సభ్యులు ఘనంగా సన్మాని ంచారు. అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. 'పరలోక ప్రభువు శిలువ గావించబడి సమాధి నుండి తిరిగివచ్చి తానే దేవుని కుమారుడినని ప్రకటించుకున్న శుభ సందర్భమును పురస్కరించుకుని ఈస్టర్ పండుగను జరుపుకోవడం శుభసూచి కమని.. అందులో భాగమవ్వడం తన అదృష్టంగా భావిస్తున్నా' అని అన్నారు. ఈ కార్యక్రమంలో బేరాకా చర్చి పాస్టర్ జోబాబు,ఐపీసీ చర్చి పాస్టర్ సురేష్,పాస్టర్లు మణిపాల్, ఇమ్మనుఎల్, మోహన్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభించిన పులిమామిడి రాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

పి.ఎం.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి, పోతిరెడ్డిపల్లి ఎక్స్‌రోడ్, బైపాస్ రోడ్‌లో గల జైత్ర హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత వేసవిలో దూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారికి ఈ చలి వేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ వేసవి కాలం అంతా మంచినీళ్ల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నాగేష్, పిట్టల రమేష్, పిఎంఆర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

ఈతకు వెళ్ళిన యువకుడు నీట మునిగి మృతి చెందిన ఘటన మిరుదొడ్డి మండల పరిధి అల్వాల్ శివారు కూడవెల్లి వాగులో ఆదివారం జరిగింది. స్థానిక ఎస్సై శ్రీధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాకం గాలయ్య ఇంటి నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన మల్కాపురం నితిన్ (18) దినసరి కూలీగా పనులకు వచ్చాడు. అయితే మధ్యాహ్నం భోజన విరామ సమయంలో భాను ప్రసాద్, హరీష్ స్నేహితులతో కలిసి ద్విచక్ర వాహనంపై మండల పరిధిలోని ఆల్వాల శివారులో గల కల్లు డిపోకి వెళ్లి నితిన్ కల్లు సేవించాండు. అనంతరం ముగ్గురు కలిసి అల్వాల శివారులోని కూడవెల్లి వాగులోకి ఈతకు వెళ్లారు. అయితే నితిన్ ఊపిరి సమస్యతో బాధపడుతూ.. నీటిలో మునిగిపో యాడు. రక్షించడానికి భాను ప్రసాద్, హరీష్‌లు ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. అనంతరం సమీప రైతులు నితిన్ మృతదేహాన్ని ఒడ్డుకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మృతుని తల్లిదండ్రులు అనుమాన వ్యక్తం చేస్తూ గాలయ్య ఇంటిముందు వేసి ఆందోళనకు దిగారు. తన కుమారుడి మరణానికి భానుప్రసాద్ కారణమంటూ ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను శాంతింప చేశారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతుడి తండ్రి నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. శవ పరీక్ష నిమిత్తం దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



నవతెలంగాణ-మెదక్‌డెస్క్

కంపెనీకి వెళ్తున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన కోహీర్ మండల పరిధిలోని చింతల్‌ఘట్ గ్రామ శివారులో ఆదివారం జరిగింది.కోహీర్ ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సంగయ్య (53) దిగ్వాల్ గ్రామ సమీపంలో గల పిరమిల్ కంపెనీలో క్యాజువల్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. అయితే రోజు మాదిరిగానే ఆదివారం ఉదయం కంపెనీకి వెళ్తున్న క్రమంలో చింతల్ చౌరస్తా వద్దకు రాగానే వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం సంగయ్యను బలంగా ఢీ కొట్టింది. దీంతో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సురేష్ తెలిపారు.

చతుర్థి వేళ సందడిగా సిద్ధి వినాయక ఆలయం



నవతెలంగాణ-న్యాల్కల్

జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం సిద్ధి వినాయక ఆలయంలో చతుర్థికి తోడు ఆదివారం సెలవు దినం కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.హైదరాబాద్, జహీరాబాద్, బీదర్‌తో పాటు సమీప గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో ఉదయం నుంచే బారులు తీరారు. గర క, టెంకాయలు కొట్టి భక్తులు తమ మొక్కులతో హారతి అభిషేకాలు చేసి దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా ఈస్టర్ పండుగ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని న్యాల్‌కల్, గంగ్వార్, మిర్జాపూర్ (బి), చాల్కి, ముంగి, హద్నూర్, రేజింతల్, కల్ బేమల్, మామిడ్గి గ్రామాల్లో గల చర్చిల్లో ఆదివారం ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘస్తులు, యువకులు చర్చిల నుండి ర్యాలీ చేపట్టారు. క్రైస్తవ సంఘస్తులందరూ ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఈస్టర్ పండుగ చేశారు.



మెదక్‌డెస్క్ : మండల కేంద్రమైన కోహీర్‌తో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం ఈస్టర్ పండుగ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా జరిపారు. నూతన వస్త్రాలు ధరించి మిస్టర్ గుట్టకు వెళ్లి అక్కడ ప్రార్థన చేసి చర్చిల్లో ప్రార్థనలు చేశారు. బిలాల్పూర్, కోహీర్, పీచరాగడి, మనియార్పల్లి, పైడిగుమ్మల్, దిగ్వాల్ గ్రామంలో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో స్థానిక జెడ్పీటీసీ రాందాస్ పాల్గొని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ.. శుభ శుక్రవారం రోజున శిలువ శ్రమను, శిలువ మరణమును అనుభవించి, మూడవ దినము ఆదివారంన పునరుత్థానము అయ్యారని చెప్పారు. ఈ వేడుకల్లో నర్సింలు, ఏసురత్నం, సంజీవ్, ధన్ రాజ్, బాగన్న, మారుతి, రాజు, ప్రశాంత్ కుమార్, కరణ్, దిలీప్, అశోక్, మహేష్, రవితేజ, గాబ్రియేలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రేమకు.. నా కండ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి

- నా చివరి శ్వాస వరకు మీకు సేవ చేస్తా
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు
- కాలేశ్వరం నీళ్లతో రైతు ఆదాయం పెరిగింది
- తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నది బీజేపీనే..



నవతెలంగాణ-సిద్దిపేట

'మీరు చూపిస్తున్న ప్రేమకు.. నా కండ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి.. నా చివరి శ్వాస వరకు మీకు సేవ చేస్తా. మీ బలగం చూస్తుంటే ఎన్ని జన్మలెత్తినా సరిపోదు.' అని సిద్దిపేటరూరల్ మండలం రాఘవాపూర్‌లో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు అన్నారు. మీ ఆదరణకు నేను ఎంత సేవ చేసిన తక్కువే అని.. మీకు నా చర్మం ఒలిచి చెప్పులు కుట్టి ఇచ్చిన తక్కువే అని భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. సమావేశానికి ముందుగా సిద్దిపేట శివాజీ సర్కిల్ నుంచి రాఘవాపూర్ వరకు విద్యార్థి విభాగం, యువజన విభాగం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మంత్రి పూలమాల వేసి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇక్కడి ప్రజలు చూయిస్తున్న ప్రేమకు తన కండ్లల్లో నీళ్లు వస్తున్నాయని.. తన చివరి శ్వాస వరకు సేవ చేస్తానన్నారు. ఈ గడ్డ గులాబీ అడ్డా అని.. రానే రాదు అన్న తెలంగాణను, కానే కాదు అన్న కాళేశ్వరంను కట్టి మండుటెండల్లో మత్తళ్లు దుంకిస్తున్నాడని సీఎం కేసీఆర్‌ను కొనియాడారు. గతంలో పంట వేయాలి అంటే మొగులు వైపు చూసేదని.. కానీ నేడు కేసీఆర్ దయతో కాలంతో సంబంధం లేకుండా పంట వేసుకుంటున్నామన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు రూ.138 కోట్ల వడ్లు పండితే.. నేడు 1548 కోట్లు రూపాయల వడ్లు పండుతున్నాయన్నారు. కేసీఆర్ అనే అద్భుత దీపం వల్ల అద్భుతమైన పంటలు పండుతున్నాయన్నారు. రాష్ట్రం వచ్చాక ఎరువుల కోసం ఇబ్బంది లేదనీ, నేడు ప్రతి ఇంట్లో కేసీఆర్ ఉన్నాడన్నారు. కాళేశ్వరం దండగా అన్న ప్రతిపక్షాలు గ్రామాల్లోకి వస్తే పండగో, దండగో తెలుస్తుందన్నారు. శనివారం జరిగిన సభలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి సహకరించడం లేదని ప్రధాని మోడీ బురద జల్లే ప్రయత్నం చేశాడని.. మోడీ.. దొంగే దొంగా అన్నట్లు మాట్లాడాడుతున్నారని ఎద్దేవా చేశారు. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం మోడీనే అపాడనీ, కరెంట్ మోటార్లుకు మీటర్లు పెట్టాలని రూ.30వేల కోట్లు ఆపాడని.. తెలంగాణ అభివృద్ధినీ బీజేపీ అడ్డుకుంటుందన్నదన్నారు. ఉత్తర ప్రదేశ్ డబుల్ ఇంజన్ సర్కార్‌లో కరెంట్ సరఫరా లేక ఆయిల్ పోసి మోటార్లు నడుపుతున్నారన్నారు. బుస్సాపూర్ గ్రామం చుట్టూ నేషనల్ హైవే అయ్యిందనీ, రెండు కోట్లతో పుల్లూర్ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం అభివృద్ధి చేసుకున్నామన్నారు. త్వరలోనే గృహ లక్ష్మి కార్యక్రమం ప్రారంభం చేసుకుందామని, కాంగ్రెస్, బీజేపి ప్రభుత్వాలు అధికారంలో ఉన్న చోట బీడీ కార్మికులకు పించన్ ఇవ్వలేదనీ, గాంధీ, నిమ్స్ ఆసుపత్రిలలో ఉన్న సేవలు సిద్దిపేటలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ సాయిచందు, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగిరెడ్డి, సుడా చైర్మెన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు ఎర్ర యాదయ్య, ఆత్మ కమిటీ చైర్మెన్ లక్కర్స్ ప్రభాకర్ వర్మ, సర్పంచులు ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకున్నా పాఠశాలల్లో అడ్మిషన్లు



నవతెలంగాణ-సిద్దిపేట

అనుమతుల్లేకున్నా పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకుంటున్నారని.. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికా రులు నిద్రవస్తులో ఉన్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజు అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో కార్పొరేట్ విద్యాసంస్థలు ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా, ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, రావూస్ పాఠశాలలు తమకు అనుమతులు లేని వాటిని గురించి ప్రచారం చేస్తూ విద్యార్థులను చేర్చుకుంటున్నారని అన్నారు. ఎంఈఓ, డీఈఓకి చెప్పినా పట్టించుకోవడం లేదనీ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నా రన్నారు. ఇప్పటికైనా అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ సమతుల్యత అత్యావశ్యకం



నవతెలంగాణ-తొగుట

వాతావరణ కాలుష్యంతో పర్యావరణం దెబ్బతింటున్నదని సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, అటవీ, వాతావరణ స్టాండింగ్ కమిటీ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం అస్సోమ్‌లోని కాజిరంగా జాతీయ పార్క్‌లో వాతావరణ మార్పులు, ప్రతికూల ఫలితాలను అధ్యయనం చేయడానికి కమిటీ సభ్యులతో కలిసి రెండు రోజుల పర్యటలో భాగంగా కమిటీ సభ్యులు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాజిరంగా జాతీయ పార్కు 430 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉందని, ఒంటికొమ్ము ఖడ్గ మృగాలకు ఈ పార్కు ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రపం చంలోని 3/2 ఖడ్గమృగాలు ఇక్కడ ఉన్నా యన్నారు.అలాగే ఏనుగులు, బెంగాల్ పులులతో పాటు జంతువులు,పశుపక్షాదులు విస్తరించి ఉన్నాయన్నారు. ఈ జాతీయ పార్కును యునెస్కో వారు వారసత్వ సంపదగా గుర్తించడం జరిగిందన్నారు. కాలుష్యం, వాతావరణ మార్పుల మూలంగా అటవీ, జంతుజాలంపై ప్రభావం గురుంచి కమిటీ పరిశీలిస్తుందన్నారు.

బలం మీరే... నా బలగం మీరే

- ఆటో వారంటే.. అందరీ వారు
- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

'బలం మీరే.. నా బలగం మీరే... మీరే మన సిద్దిపేట బ్రాండ్ అబాసిండర్లు, ఆటో వారంటే అందరీ వారు. పుట్టుక నుంచి చావుదాక అందరి అవసరాలకు ఆటోలే కీలకం, అంబులెన్స్ కన్నా ముందే చేరుకుని ఆపదలో ఉన్నోళ్లను ఆదుకునే వారు ఆటోవాలాలు' అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వడ్డేపల్లి దయానంద్ గార్డెన్‌లో రిమ్ జిమ్ రిమ్ జిమ్ సిద్దిపేట, ఆటోవాలా జిందాబాద్ సిద్దిపేట జిల్లా ఆటో క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా జరిగిన ఆటో కార్మికుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాల్గో సంవత్సర వార్షికోత్సవంలోకి ఆటో క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ చేరడం అభినందనీయమని, సొసైటీ ద్వారా మీ అప్పు రూ.10 వేల నుంచి 15 వేలు రేపటి నుంచి అమలు అవుతుందని స్పష్టం చేశారు. ఆటో లక్ష్మీ పేరిట సొసైటీలో సభ్యుడి కుటుంబంలో జరిగే వివాహానికి రూ.3 వేల నుంచి రూ.5116 పెంపు చేస్తున్నామని, నిత్యం మీ ఆహారపు అలవాట్లు మారేలా హాట్ టిఫిన్ బాక్సు, థర్మోస్టాట్ వాటర్ బాక్సు త్వరలోనే అందిస్తామన్నారు. ఆటో సొసైటీకి సొంతంగా పెట్రోల్ పంపు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో ఆటో నగర్ ఏర్పాటు కృషి చేస్తానని, అలాగే శాశ్వత ఆటో క్రెడిట్ కార్యాలయ భవనం త్వర లోనే మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు. మీకు సీపీ ఆర్‌లో కూడా శిక్షణ ఇచ్చామని, మరికొంత మందికి త్వరలోనే శిక్షణ అందిస్తామన్నారు. ఆటో డ్రైవర్లలో చెడు అలవాట్లు మాని, మంచిగా ఉండాలని, మీ పిల్లపాపాలతో కుటుం బంతో సంతోషంగా గడపాలని కోరారు. ఆటోవాలా పిల్లలు పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధిస్తే రూ.25 వేలు నగదు పారితోషకం అందిస్తానని హామీనిచ్చారు. రాబోయే రోజులలో బ్యాంకు నుంచి ఆటో కొనేందుకు ఏర్పాట్లు చేయిస్తానన్నారు. అంతకుముందు మంత్రి స్వయంగా ఆటో నడిపి అందరికీ ఉత్సాహాన్ని నింపాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, సాయిచందు, పాల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-రామచంద్రాపురం

పటాన్చెరు నియోజకవర్గంలోని మహిళల ఆర్థిక స్వావలంబనకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం రాత్రి భారతి నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో నూతనంగా ఏర్పాటైన రమాబాయి మహిళా మండలి సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు అవకాశాలు అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. త్వరలోనే స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పృథ్వీరాజ్, మహిళా మండలి అధ్యక్షురాలు లావణ్య, ప్రతినిధులు పాల్గొన్నారు.



కార్మిక దినోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మే 1న నిర్వహించ తలపెట్టిన కార్మికుల బహిరంగ సభను విజయవంతం చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో బీఆర్ఎస్ అనుబంధ విభాగం.. భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో కార్మికులకు ప్రభుత్వం తరపున అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పరిశ్రమలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందించిన మూలంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు కార్మికులు ఓటీలు చేసుకునే పరిస్థితిలు ఏర్పడ్డాయన్నారు. నూతన పారిశ్రామిక విధానం మూలంగా ప్రపంచ స్థాయి పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. వీటితోపాటు ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, క్యాజువల్ కార్మికులకు సైతం మెరుగైన జీతభత్యాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సైతం ఆరు లక్షల రూపాయల ప్రమాద బీమాను ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమలలో కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలను చేసిన ఘనత బీఆర్‌టియు కే దక్కిందన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం రోజున పటాన్ చెరు లో నిర్వహించబోయే కార్మిక దినోత్సవ వేడుకలకు అన్ని పరిశ్రమల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా అధ్యక్షులు శివశంకర్, ఈఎస్ఐ బోర్డు మెంబర్ రమణారెడ్డి, వివిధ పరిశ్రమల ప్రతి నిధులు వెంకట్రావు, మాధవరావు, భాస్కర్ రెడ్డి, అర్జున్, సతీష్, శివ, బాల్‌రెడ్డి, పద్మ భూపాల్‌రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు గడ్డ.. బీఆర్ఎస్ అడ్డ



- బీఆర్ఎస్‌కు బలం.. బలగం కార్యకర్తలే
- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్

పటాన్‌చెరు గడ్డ.. బీఆర్ఎస్‌కు అడ్డ అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడిన ఎనిమిదేళ్లలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, బీఆర్ఎస్ పార్టీకి బలం బలగం కార్యకర్తలేనన్నారు. ఆదివారం సాయంత్రం బీరంగూడలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్, మండల స్థాయి ఆత్మీయ సమ్మేళన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీరంగూడ కమాన్ నుండి ఫంక్షన్ హాల్ వరకు భారీ ద్విచక్ర వాహనాల ర్యాలీతో ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 60 లక్షల మంది సభ్యత్వంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అజేయ శక్తిగా నిలిచిందన్నారు. పార్టీ పటిష్టతకు వెన్నుముకగా నిలిచిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నామన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు గడపగడపకు వివరించాలని కోరారు. గత ప్రభుత్వాల హాయంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన పల్లెలు, పట్టణాలను ఎనిమిదేళ్ల కాలంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా, సంక్షేమంలో నెంబర్ వన్ గా నిలిపామని తెలిపారు. అసాధ్యం అనుకున్న పనులను సైతం సుసాధ్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అమీన్‌పూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసి.. ప్రతి కాలనీని అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. బీరంగూడ నుండి కిష్టారెడ్డిపేట వరకు 75 కోట్ల రూపాయలతో 100 ఫీట్ల రహదారిని నిర్మించడంతోపాటు.. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా నాలుగు భారీ రిజర్వాయర్ల పనులను చేపట్టామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పక్షపాతం లేకుండా పూర్తి పారదర్శకతతో పని చేస్తున్నామన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బాల్ రెడ్డి, మండల అధ్యక్షులు ఈర్ల రాజు, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పరిశ్రమ ఏర్పాటును నిరసిస్తూ..

అఖిలపక్షం ఆధ్వర్యంలో వంటావార్పు



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని వడ్డేపల్లి శివారులో సురభి ల్యాబోరేటరీస్‌కి చెందిన కాలుష్య పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ వడ్డేపల్లి, కోనంపేట, సారుల్ నగర్, ముచ్చర్ల, ఎల్లమ్మ గూడెం గ్రామాల ప్రజలు, రైతులు వ్యవసాయ దారులు గత మూడ్రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. అయినప్పటికీ పరిశ్రమ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో.. ఆదివారం రోజున అఖిలపక్షం ఆధ్వర్యంలో పరిశ్రమ ఎదుట వంటావార్పుతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, టీడీపీ రమణ రావులు మాట్లాడుతూ.. ఇక్కడ పరిశ్రమ నిర్మాణం చేపడితే వేల ఎకరాల వ్యవసాయ భూములు నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీరు కలుషితమై అనేక రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. కాలుష్యకార పరిశ్రమ ఆపే వరకు మీ వెంటే ఉంటామని రైతులకు, వివిధ గ్రామాల ప్రజలకు భరోసా ఇచ్చారు. ముందుగా వాటర్ ప్లాంట్ పేరుతో నిర్మాణం చేపట్టి తీరా కెమికల్ పరిశ్రమగా నెలకొల్పే ప్రయత్నం చేస్తున్న పరిశ్రమ యజమాన్యం.. వెంటనే నిర్మాణం ఆపేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మరింత ఉద్యమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత్ జాగృతి జిల్లా అధ్యక్షుడు దండు ప్రవీణ్ రావు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్, ఎల్లమ్మ గూడ ఎంపీటీసీ మంగమ్మ కుమార్, చింతల్ చెరువు ఎంపీటీసీ భాస్కర్, మాజీ జెడ్పీటీసీ శశికళ వాసుదేవ్ రావు, డాక్టర్ గోవర్ధన్ రావు, గ్రామ పెద్దలు హనుమంత రావు, చంద్రశేఖర రావు, లక్ష్మణ్ చారి, మహేష్ యాదవ్, ఎల్లమ్మ గూడ సర్పంచ్ యాదమ్మ, వడ్డేపల్లి సర్పంచ్ స్వరూప, ఉప్పు సర్పంచ్ సురేష్ గౌడ్, ఎన్ఎస్ యు ఐ నియోజకవర్గం నాయకులు మనిదీప్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, వీరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫాసిస్టు విధానాలు ఎండకట్టడానికే వామపక్షాల ఐక్యత

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లేశం



నవతెలంగాణ-మెదక్‌టౌన్

దేశంలో మతోన్మాద శక్తి, బీజేపీ ఫాసిస్టు విధానాలు ఎండకట్టడం కోసం వామపక్షాల ఐక్యత ఎంతో అవసరమని సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఎ. మల్లేశం అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సీపీఐ, సీపీఐ(ఎం) మండల స్థాయి కార్యకర్తల రాష్ట్ర సదస్సుకు మెదక్ జిల్లా నుండి పార్టీ నాయకత్వం బయలుదేరింది. ఈ సందర్భంగా ఎ. మల్లేశం మాట్లాడుతూ.. దేశంలో పెట్టుబడి విధానాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, మతాల మధ్య చిచ్చు పెడుతూ పరిపాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రపంచ దేశాల్లో ఎక్కడ లేని విలువలు భారత దేశంలో ఉన్నాయని, కానీ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విలువలను బొందపెడుతూ రాజ్యం యేలుతున్నదని మండిపడ్డారు. ఎంత సేపు హిందూ , ముస్లిం అంటూ అల్లర్లు సృష్టిస్తూ హింసఖండను చెలరేపుతున్నదని గుర్తుచేశారు. ఇప్పటికే ఉన్న రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ కేంద్రంలో బీజేపీ పరిపాలన సాగిస్తున్నదని.. మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగనికే ప్రమాదం ఉందన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలు కాపాడుకోవడం కోసం కచ్చితంగా వామపక్షాలు కలవాల్సిన అవసరం ఉన్నదన్నారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం వామపక్ష పార్టీలు కలిసి నేడు సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. భవిషత్ లో కూడా బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో, దేశంలో కచ్చితంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మల్లేశం, బస్వరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి నాగరాజు, సంతోష్, గీత నాయకులు శేఖర్, దాసు, లచ్చగౌడ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవాలి అనుసరణీయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో బ్యూలా చర్చ్, వడ్డెర కాలనీలోని ఎంవి చర్చ్‌లో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో మధు మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు చనిపోయిన మూడో రోజు తిరిగి లేచి రావడాన్ని ఈస్టర్ పండుగగా జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రకాష్ రావు, సీమన్, వార్డు సభ్యులు రాజ్ కుమార్, మాజీ నీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్, తాత రావు, చిట్కూరి బరంబస్, గోపాల్, శ్రీను, విష్ణు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



గాజుల కిష్టయ్య అకాల మరణం.. తీరని లోటు

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ గాజుల కిష్టయ్య అనారోగ్యంతో ఆదివారం మధ్యాహ్నం జోగిపేటలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మృతుడి ఇంటికి వెళ్లి నివాళ్లర్పించారు. మృతుడి కుమారుడు నియోజకవర్గ 10 టీ.వీ రిపోర్టర్ పవన్ కుమార్‌ను ఓదార్చారు. జర్నలిజం చేసిన కాలంలో ఆయన చేసిన సేవలు మరువలేని అన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీనిచారు. ఈ కార్యక్ర మంలో ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు సాయంత్రం జరిగిన అంత్యక్రియలో పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రతిరోజు దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని శాంతినగర్ హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అఖండ హరినామ సంకీర్తన కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్ కుమార్, నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సందీప్ షా, సునీల్ కుమార్, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఘనంగా భానూరు మల్లన్న జాతర

నవతెలంగాణ-పటాన్‌చెరు

మండల పరిధిలోని భానూరు గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర ఘనంగా నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొనగా.. ఆయనుకు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, యువత విభాగం అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న గుడి విగ్రహ ప్రతిష్టాపన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మాదారం గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లన్న గుడి విగ్రహ ప్రతిష్టాపన పోస్టర్‌ను ఆదివారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, సర్పంచ్ సరిత సురేంద్ర గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జి.గణేష్, యాదవ సంఘం సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీ నరేంద్రకు నివాళ్లు..

నవతెలంగాణ-జోగిపేట

బీజేపీ అగ్ర నేత, మాజీ ఎంపీ నరేంద్ర 9వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం ఆందోల్ నియోజకవర్గం బీజేపీ ఆధ్వర్యంలో జోగిపేటలో ఆయన చిత్రపటానికి జహీరాబాద్ పార్లమెంట్ మాజీ కన్వీనర్ ఆర్.ప్రభాకర్ గౌడ్ పూలవ ాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. బీజేపీ బలోపేతానికి నరేంద్ర ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ మాజీ ఆర్. ప్రభాస్ కుమార్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు మానయ్య, బిజెపి నాయకులు మహేందర్, ఆంజనేయులు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

నేటి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొననున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో నేడు పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళ నం జరగనున్నట్టు పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరవుతారన్నారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షు లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఉదయం కాసాల చౌరస్తా నుంచి ఎస్ఎస్ఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ ఉంటుందన్నారు.



విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో జెడ్పీటీసీ

నవతెలంగాణ-కల్హేర్

కామారెడ్డి జిల్లా మండల కేంద్రమైన పిట్లం పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో 1989-1990 టెన్త్ బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి హాజరై.. తాను పదో తరగతి చదువుతున్న సమయంలోని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం జెడ్పీటీసీని గురువులు, తోటి మిత్రులు శాలువాతో సన్మానించారు. అటు తర్వాత గురువులను ఆయన శాలువాలతో సన్మానించి.. పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

జాతరకు ముస్తాబైన వీరభద్రేశ్వర ఆలయం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మరియంపూర్‌లో గల వీరభద్రేశ్వర ఆలయ జరిగే జాతర నేటి(సోమవారం) నుంచి 12వ తేదీ వరకు ఘనంగా జరగనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు బసవరాజ్ తెలిపారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాలొనాలని పిలుపునిచ్చారు. జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ జాతంకు ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మండల నాయకులు విచ్చేస్తున్నారన్నారు. 10 తేదీన పాదపూజ, రాత్రి 9 గంటలకు పల్లకి ఉత్సవ సేవ, 11న పల్లకి ఊరేగింపు, భజన కార్యక్రమలు నిర్వహించనున్నారు. బిచ్కుంద మఠాధిపతి సోమలింగ శివాచార్య స్వామి జాతరలో పాలొంటారు. 12న ఉద యం రథ ఉత్సవ ఊరేగింపు, కుస్తీ పోటీలు జరుగుతాయి. కాగా వచ్చిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రతీ గ్రామంలో మహనీయుల విగ్రహాలు

- పటాన్‌చెరు పట్టణంలో 500 గజాల్లో రూ.6 కోట్ల అంచనా వ్యయంతో.. జిహెచ్ఎంసి వార్డు కార్యాలయం, ప్రెస్ క్లబ్, వివిధ భాషల గ్రంథాలయాలు
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతీ గ్రామంతో పాటు అన్ని మున్సిపాల్టీలు, జిహెచ్ఎంసి డివిజన్ల పరిధిలో జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్టు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భావితరాలకు మహనీయుల స్ఫూర్తిని అందించేందుకే విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ, గ్రామ కూడలిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేశామని, త్వరలో మిగిలిన గ్రామాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 12న తెలాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల తాండా, 13న కొల్లూరు గ్రామంలో, 14న పటాన్‌చెరు మండలం



ఇస్నాపూర్ గ్రామ చౌరస్తాలలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరిస్తామన్నారు. 16న బీరంగూడ చౌరస్తాలో మహాత్మ బసవేశ్వరుడి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. దీంతోపాటు గ్రామస్తుల కోరిక మేరకు ఇస్నాపూర్ చౌరస్తాలో చిట్కుల్ గ్రామానికి వెళ్లే ముఖ ద్వారం వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. చాలా గ్రామాల్లో ఇప్పటికే శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. పటాన్‌చెరు డివిజన్ జిహెచ్ఎంసి వార్డు కార్యాలయం ఏర్పాటు కోసం జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో 500 గజాల స్థలం కేటాయించడంతో పాటు రూ.6 కోట్ల నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. మొత్తం ఐదు అంతస్తుల నిర్మాణం చేపట్టి, మొదటి అంతస్తులో వార్డు కార్యాలయం, మిగిలిన అంతస్తుల్లో ప్రెస్ క్లబ్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజల కోసం వారి వారి భాషల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. నూతన వార్డు కార్యాలయం నిర్మాణం పూర్తయితే.. పటాన్ చెరు డివిజన్ ప్రజలకు మరింత మెరుగైన పరిపాలన అందించడం సాధ్యమవుతుందన్నారు. అతి త్వరలోనే నియోజకవర్గంలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేయబోతున్నట్టు తీపి కబురు అందించారు. ఇందుకి సంబంధించిన ప్రక్రియ తుది దశకు చేరుకున్నదన్నారు. అనంతరం ఇస్నాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. సికింద్రాబాద్ బీజేపీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. కుటుంబ పరిపాలన గురించి ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలో కుటుంబ పరిపాలన సాగిస్తున్న పార్టీలతో కలిసి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూ మరోపక్క కుటుంబ పాలన అంటూ మాట్లాడడం ప్రధాని నరేంద్ర మోడీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ ఛైర్మన్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, నాయకులు దశరథ్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ గ్రామ కమిటీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ సంఘానికి ఫర్నిచర్ వితరణ

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కొత్తపల్లి గ్రామ ముదిరాజ్ సంఘానికి ఫర్నిచర్‌ను అందజేస్తానని పటాన్‌చెరు మాజీ సర్పంచ్, ఎం.డి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు హామీ ఇచ్చారు. కొత్తపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం రోజున దేవేంద్ర రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గత ఎన్నికల్లో గూడెం మహిపాల్‌రెడ్డిని గెలిపించుకుంటే.. మండలంలోని అన్ని గ్రామాల్లో ముదిరాజ్ భవనానికి ఆర్థిక సాయం అందజేస్తానని ఆయన చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా దేవేంద్ర రాజు మాట్లాడుతూ.. తాను ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉన్నానని చెబుతూ.. కొత్తపల్లి గ్రామ ముదిరాజ్ భవనానికి టేబుల్స్, తదితర వస్తువులను అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి.ఆర్ ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్, రామకృష్ణ, గ్రామ ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-కల్హేర్

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామాల్లో గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రోజురోజుకీ శృతి మించుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీల దుర్మార్గాలను ఎక్కడికక్కడ ఎండగట్టి.. బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 70 ఏండ్లు రాష్ట్రాన్ని కాంగ్రెస్, బీజేపీలే పాలించాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమి సాధించలేని పార్టీలు.. గ్రామాల్లో పాదయాత్రల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నాయన్నారు. ఈ రెండు పార్టీలను వచ్చే ఎన్నికల్లో దీటుగా ఎదుర్కొనే విధంగా ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడి లాగా పని చేయాలని కోరారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిపాడన్నారు. ఒంటరి మహిళలకు 2016 ఆసరా పెన్షన్ వికలాంగులకు 3016 రూపాయల వికలాంగుల పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. అంతేకాకుండా



రైతు బీమా, రైతు బంధు, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు, దళిత బంధు. వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు అందేలా చేరవేశారన్నారు. నారాయ ణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అగ్రగామిగా నిలిపానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యకర్తలు విభేదాలన్నీ విస్మరించి పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గార మహిపాల్ రెడ్డి, జెడ్పీటీసీ రాఘవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ సంజీవరావు పాటిల్, రైతుబంధు అధ్యక్షులు కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ మాధవరావు పాటిల్, కో ఆప్షన్ సభ్యులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పండుగ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని వివిధ చర్చీల్లో ఆదివారం ఈస్టర్ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని రేవజార్జ్ బి గార్డెన్ మెమో రియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చీలో నిర్వహించిన ఉదయ కాలపు ఈస్టర్ ఆరాధనలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఝరాసంగం : ఈస్టర్ డే సందర్భంగా క్రైస్తవులు ఆదివారం ఉదయాన భక్తిశ్రద్ధలతో యేసుక్రీస్తును ఆరాధిస్తూ భక్తిని చాటుకున్నారు. అనంతరం ఏసుక్రీస్తు శిలువ వద్ద భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి భుజించారు. మండలంలోని బర్దిపూర్ పొట్టి పల్లి, కుప్పానగర్, ఝరాసంగం జీర్లపల్లి కొల్లూరు, చిలేమమిడి గ్రామంలో నవచైతన్య యూత్ అధ్వర్యంలో ఈస్టర్ పండగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రమేష్, సెవెంత్ డే సంగస్తులు యం.మల్లేశం, వై.నర్సింలు ఇ.ప్రవీణ్ కుమార్, యం.మహేందర్, జైరాజ్, రచప్ప, సి ఎచ్.రాజు, యం.రవీందర్,





ఈ.ప్రభాకర్, ఈ. జేమ్స్ పాల్గొన్నారు.

జహీరాబాద్ ఆక్స్‌ఫర్డ్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలి





నవతెలంగాణ-సంగారెడ్డి, జహీరాబాద్

ఎనిమిది మంది విద్యార్థుల భవిష్యత్‌కు అడ్డుకట్ట వేసిన జహీరాబాద్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్, జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాజేష్‌లు వేర్వేరుగా డిమాండ్ చేశారు. పరీక్షలు నష్టపోయిన విద్యార్థులకు అవకాశం కల్పించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌కు 8వ తరగతి వరకే అనుమతులు ఉన్నప్పటికీ.. 9, 10 తరగతులకు 8 మంది విద్యార్థుల నుంచి అడ్మిషన్ తీసుకోవడం జరిగిందన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు డౌట్ రాకుండా పరీక్ష ఫీజును కూడా తీసుకున్నారన్నారు. తీరా చూస్తే పరీక్షల సమయానికి హాల్ టికెట్ రాలేదని విద్యార్థులు ప్రిన్సిపాల్‌ను అడిగితే.. వస్తాయంటూ మాయ మాటలు చెప్పి బుకాయిస్తూన్నాడన్నారు. చివరికి విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీయడంతో ప్రత్యేక అనుమతితో పరీక్షలు రాయిస్తానంటూ ప్రిన్సిపాల్ చెప్పుకొచ్చాడన్నారు. ఇప్పటికే నాలుగు పరీక్షలు పూర్తి అయ్యాయని.. దీంతో విద్యార్థుల చదువు వృథా అయిందని వాపోయారు.విద్యార్థుల జీవి తాలతో చెలగాటమాడుతున్న ప్రిన్సిపాల్ పై క్రిమినల్ కేస్ నమోదు చేసి స్కూల్ గుర్తింపు రద్దు చేయాలన్నారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యంతోనే ఇలాంటి ఘట నలు జిల్లాలో జరుగుతున్నాయన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ మంత్రి పదో తరగతి బోర్డు ఈ ఎనిమిది మంది విద్యా ర్థులకు ప్రత్యేక పరీక్షలకు అవకాశం కల్పించి 8 మంది విద్యా ర్థుల జీవితాలకు వెలుగు నివ్వాలన్నారు. సంగారెడ్డిలో నాయకులు సతీష్ పండ్లిక్, జహీరాబాద్‌లో నాయకులు మల్లేష్, విషువర్ధన్, అతిక్ ముజాహిద్, సాయికుమార్ ఉన్నారు.

ఈసారైనా పేదల సొంతింటి కల నెరవేరేనా?



నవతెలంగాణ-సదాశివపేట

ఎన్నో ఏండ్ల నుంచి ఎదురుచూస్తున్న పేదల సొంతింటి కల ఈసారైనా నెరవేరాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పి.వినోద ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2014లో ఇండ్ల పట్టాలిస్తే.. అప్పటినుంచి ఇప్పటివరకు మరోమారు ఎక్కడ కూడా ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. అధికారంలోకి రాగానే పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. కానీ ఆ దిశగా చర్యలు మాత్రం చేపట్టడం లేదన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండో టర్మ్ కూడా పూర్తి కావస్తున్నదని.. ఇప్పటికైనా పేదలకు ఇండ్లు పంపిణీ చేయాలన్నారు. గతంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి పేదలకు 5500 పట్టాలు ఇచ్చారని.. కానీ పొజిషన్ మాత్రం మర్చిపోయారన్నారు. ఆ ప్లాట్లు నేటికి అలాగనే ఉండిపోయాయన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా పేదల సొంతింటి కల అలానే ఉండిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయేది పోరాటాల కాలం అని.. కాబట్టి అందరూ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, రాధిక, మనిషా పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఓ వరంలా ఉపయోగ పడుతున్నదని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. క్యాంప్ కార్యాలయంలో ఆదివారం పలువురు లబ్దిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు పరుస్తున్నాం న్నారు. నారాయణఖేడ్ మండలంలోని హన్మంత్‌రావుపేట్ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ భార్య శివలీలకు రూ.45,000, తుర్కపల్లి తాండాకు చెందిన లక్ష్మణ్ నాయక్ భార్య జెమినిబాయికి రూ.42,000, అదే తాండాకు చెందిన మారుతి భార్య రజిన బాయికి రూ.19,000, రాంప్రసాద్ భార్య బుజ్జి బాయికి రూ.30,000, పిప్రి గ్రామ పంచాయతీకి చెందిన పాండు నాయక్ భార్య శోభబాయికి రూ. 9,500ల సీఎంఆర్ఎఫ్ చెక్కు లను ఎమ్మెల్యే అందజేశారు. అందించారు. అంతేకాకుండా సిర్గా పూర్ మండలంలోని కడ్పల్ లింగయ్య కుమారుడు రాములుకు రూ.46,000,



ఖేడ్ మండలంలోని చాప్ట - కె గ్రామానికి చెందిన సిద్ద రెడ్డి కుమారుడు విట్టల్ రెడ్డికి రూ.51,000, కంగ్టి మండలంలోని ముకుంద్ తాండాకు చెందిన రాజు భార్య గంగు బాయికి రూ.14,500ల చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీటీసీ నారాయణ నాయక్,కడ్పల్ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, తుర్కపల్లి సర్పంచ్ రవీందర్, పీఏసీఎస్ వైస్ ఛైర్మెన్ డైరెక్టర్ సువర్ణ అంజయ్య, నాయకులు నారాయణ, అశోక్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.64 లక్షలతో బీ.టి రోడ్డు పనులకు శంకుస్థాపన





నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండలంలోని మునిగేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల నాణ్యానాయక్‌తాండాలో రూ.64 లక్షలతో నూతనంగా నిర్మించే బి.టి రోడ్డుకు నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేసి.. పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఇక్కడ చేపడుతున్న అభివృద్ధి పనులు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రతీ గ్రామానికి, ప్రతి తాండాకు రహదారులు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. అనంతరం హైమస్ లైట్లను ప్రారంభించారు. కాగా ఎమ్మెల్యేను తాండా సర్పంచ్ నవాబు పటేల్ శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిఆర్ ఫౌండేషన్ చైర్మెన్ మహారెడ్డి రోషన్ రెడ్డి, నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్ రమావత్ రాంసింగ్, వార్డ్ సభ్యులు రాంచందర్ నాయక్, నాయకులు జలీల్ పటేల్, బోయిని దుర్గయ్య, నన్య నాయక్, కిషన్, పోకిర్య నాయక్, తాండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

బంజారా ధాబాను ప్రారంభించిన ఎమ్మెల్యే..

నిజాంపేట మండలంలోని బాచేపల్లి గ్రామం హైవే రోడ్డులో గ్రామానికి చెందిన సంగన్న నూతనంగా ఏర్పాటు చేసిన బంజారా దాబాను రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా సంగన్న ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి.. పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్ రమావత్ రాంసింగ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గా రెడ్డి, బాచేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ సంగారెడ్డి, వైస్ చైర్మన్ డి.సాయి బాబా గౌడ్ . స్థానిక గ్రామ సర్పంచ్ పద్మ బాబు సెట్, ఏఎంసి మాజీ చైర్మెన్ బాషిత్, రాంరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ విద్యా క్షేత్రం.. చదువుల సేద్యం



నవతెలంగాణ-జిన్నారం

ప్రతిభా విద్యానికేతన్ హై స్కూల్ ఉత్తమ శ్రేణి విద్యార్థులను తీర్చిదిద్దుతూ చదువుల సేద్యాన్ని కొనసాగిస్తున్నదని జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయరావు, జిన్నా రం ఉపసర్పంచ్ నీలం సంజీవలు ప్రశంసించారు. మండల కేంద్రమైన జిన్నారంలోని ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్లో ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన వార్షికోత్సవ సంబురాల్లో వారు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లా డుతూ.. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను ఉత్తమశ్రమ విద్యార్థు లుగా సమాజానికి అందించే క్రమంలో ప్రణాళికబద్ధంగా ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ చేస్తున్న కృషి అభినందనీయమని.. ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ బృందాన్ని ప్రత్యేకంగా కొనియాడారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి ఇష్టంగా చదివే ప్రణాళికలతో ప్రత్యేకమైన బోధనలతో సులభమైన విధానాలతో పాఠాలను బోధిస్తే అన్ని విషయాల్లో విద్యార్థులు ఎప్పటికీ గొప్పగా రాణిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృ తిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు దం పథకాలను బహుకరించారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పజిల్స్ పోటీల్లో గెలుపొందిన వారికి పాఠశాల బృందం ప్రత్యేక బహుమతులను అందించి సత్కరించింది. అలాగే వార్షికోత్సవానికి హాజరైన ఆహుతులు అందరిని సన్మానించారు. అంతకుముందు కార్యక్రమంలో యశోద బాబులాల్ దంపతులకు అతిథులు, ఆహుతుల సమక్షంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం కోదండ రామాలయం చైర్మన్ బురెడ్డిగారి భోజరెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీనివాస్ యాదవ్, కో ఆప్షన్ మెంబర్ శ్రీనివాస్ గౌడ్, కొడకంచి మాజీ ఎంపీటీసీకృష్ణ, బ్రహ్మేంద్ర గౌడ్, నర్సింగ్‌రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మహేష్ పాల్గొన్నారు.


కృష్ణాపూర్‌లో ఆలయాల వద్ద సీసీరోడ్లు

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్‌లోదుర్గ భవాని మందిరం, నల్ల పోచమ్మ ఆలయాల వద్ద జెడ్పీ నిధులు రూ.4 లక్షలతో నిర్మించబోయే నూతన సీసీరోడ్డు పనులను జెడ్పీటీసీ నరసింహారెడ్డి నియోజకవర్గ ఆత్మ చైర్మెన్ రామ్ సింగ్‌తో కలిసి ఆదివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. ఖేడ్ ఎమ్మెల్యే కృషితో మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. గ్రామా ల్లోని ఆలయాల వద్ద కూడా మెరుగైన రహదారి ఉండాలనే ఉద్దేశంతో కృష్ణాపూర్ సీసీ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ అలీ, సర్పంచ్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రాములు, బీఆర్ఎస్ నాయకులు బాలయ్య, హనుమాన్లు, సాయిలు, మేస్త్రి సంగన్న పాల్గొన్నారు.



నవతెలంగాణ
మెదక్
3
సోమవారం 10 ఏప్రిల్ 2023



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఇటీవల ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన తుమ్మల రాజమణి కుటుంబ సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కౌకూరి యాదగిరి, మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని పులిమామిడి కిష్టాపూర్ తాజా మాజీ సర్పంచ్ నాయిని రాజగోపాల్, తుమ్మల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మైనంపల్లి రోహిత్ చేయూత



నవతెలంగాణ-మెదక్ టౌన్

గత గురువారం మెదక్ పట్టణంలోని కోలిగడ్డలో ఇల్లు దగ్ధమై రోడ్డున పడ్డ బాధిత కుటుంబానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ చైర్మన్ డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేయూతనందించారు. విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబం కొన కుమార్‌కు సంస్థ ప్రతినిధులు విశాల్ రాజు, మనోహర్, కిరణ్ తదితరుల ద్వారా నిత్యావసర సరుకులు, వంట సామగ్రి అందించారు. అదేవిధంగా ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పారు. ఎవరికైనా ఆపద వస్తే ఆదుకునేందుకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ తరఫున ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు బండి నరేష్, విజయ్, ప్రసాద్, నాగ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలోని ఇండిపెండెన్స్ చర్చిలో ఆదివారం ఫాస్టర్ ఏసురత్నం ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభశుక్రవారం రోజు ఏసుప్రభు మరణించి మూడవ రోజున సమాధి నుంచి శిలువతో లేచిన రోజునే ఈస్టర్ పండుగ అంటారని ఆయన అన్నారు. ఉదయం నాలుగు గంటల సమయంలో నుంచి మధ్యాహ్నం వరకు ఆరాధన కార్యక్రమాలు చేపట్టామని. గ్రామంలో శిలువతో ఊరేగింపు నిర్వహించామన్నారు. అనిత, నర్సింలు, కల్పన, యోబు యోసబ్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

బండలలోడుతో వెలుతున్న ట్రక్ బోల్తా ఒకరి మృతి

- నలుగురికి గాయాలు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

చాబాతు బండల లోడుతో వెలుతున్న బొలెరో వాహనం వెనక టైర్ పగిలిపోవడంతో బండలపై కూర్చున్న కార్మికుడు అక్కడి కక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ కేంద్రంలోని బండల షాపులో నుంచి చేగుంటకు చాబాత్ బండలను ట్రక్‌లో చేగుంటకు తరలిస్తున్నట్టు తెలిపారు. కాగా మనోహరాబాద్ మండలంలోని దండుపల్లి శివారులో గల ఐటీసీ పరిశ్రమ వద్దకు రాగానే ట్రక్ యొక్క వెనక టైర్ పగిలిపోయినట్టు తెలిపారు. దాంతో మధ్యప్రదేశ్ రాష్ట్రం పన్నా జిల్లాకు చెందిన కార్మికుడు లాల్‌సింగ్ (45) బండల పనికైవచ్చాడు, కాగా బండలను తీసుకువస్తుండగా ట్రక్ టైర్ పగిలిపోవడంతో బండలపై కూర్చున్న సురేష్, లాల్ సింగ్‌లు కిందపడ్డారు. దాంతో బండలు పైన పడడంతో లాల్‌సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సురేష్‌తో పాటు ట్రక్‌లో ముందు కూర్చున్న దిలిప్, పవన్, శివ కార్మికులకు తీవ్ర గాయాలైనట్టు తెలిపారు. ఈ మేరకు మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని శవాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గ్రామాల్లో యువత ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామాల స్వచ్ఛత పరిశుభ్రతే లక్ష్యంగా గ్రామాల యువత ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను చేపడుతున్నారు. తూప్రాన్ మండలం ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో మేకిన్ మల్కాపూర్ యువతతో పాటు గ్రామ నాయకులు గత 354 వారాలుగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఆదివారం రోజు గ్రామంలోని వీధులలో గ్రామ యువతతో కలిసి నాయకులు చీపుర్లు పట్టుకుని శుభ్రం చేశారు. గ్రామం ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంమంటూ గ్రామ ఉపసర్పంచ్ పి. అంజనేయులుగౌడ్ నాయకులు నవీన్‌లు తెలిపారు. అలాగే మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ ఆధ్వర్యంలో 260వ వారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్క్‌లో స్వచ్ఛ భారత్ చేసిన యువత పారిశ్రామిక ప్రాంతంలోని కుక్కలకు ఆహారాన్ని తినిపించి మానవత్వాన్ని చాటుకున్నారు. గత 260 వారాలుగా నేచర్‌ఐకాన్ యూత్ చేపడుతున్న స్వచ్ఛభారత్ మండలంలోని అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతి

నవతెలంగాణ-సిద్దిపేట

సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతి అని రాష్ట్ర ఆర్‌పీల సంఘం అధ్యక్షురాలు సునీత అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆర్‌పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కంకనాల శ్రీమతి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు జీతాలు పెంచిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. ఆర్‌పీలు అందరూ తెలంగాణ ప్రభుత్వానికి పూర్తి మద్దతు నిలుస్తారన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి మంచె నర్సింలు, ఆర్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట సుభద్ర, కార్యదర్శి జ్యోతి, లావణ్య, పద్మ, కృష్ణవేణి, లత, బీడీ సంఘం సిద్దిపేట జిల్లా నాయకులు షోబన్, బాలు పాల్గొన్నారు.

సంకష్టహర చతుర్థి సందర్భంగా అన్నదానం



- కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ గోలి సంతోష్ దంపతులు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజ్ఞపూర్‌లోని విఘ్నేశ్వర దేవాలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్ మమత దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంకష్టహర చతుర్థి కమిటీ ఆధ్వర్యంలో గోలి సంతోష్ మమత దంపతులకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ పూజలు, అన్నదానం నిర్వహించడంలో ఎంతో సంతృప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర ఆంజనేయులు, మామిడి లక్ష్మి నర్సయ్య, ఇందిరా ప్రభు, పొద్దుటూరు నరేందర్, సురేష్, చందా నాగభూషణం, చందా అన్నపూర్ణ రమేష్, సందీప్, కూర నరేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్వీఎం ఆసుపత్రిలో బాధితులకు పరామర్శ



నవతెలంగాణ-తొగుట

వివిధ వ్యాధుల బారిన పడి ఆర్వీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాధితులను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించారు. ఆదివారం మండలంలోని వేంకట్రావుపేట గ్రామానికి చెందిన కల్లెపు సుగుణమ్మ, చందాపూర్ గ్రామానికి చెందిన తుప్పతి మల్లమ్మలు ములుగు లోని ఆర్వీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలుతో కలిసి పరామర్శించారు. వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎం ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్‌తో.... బెజారు..!

- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ
- ప్రచ్చని కుటుంబాల్లో చిచ్చు రేపుతున్న మద్యం
- స్రర్వసభ్య సమావేశంలో చర్చకు వచ్చినా పట్టించుకోని ఎక్సైజ్ శాఖ
- క్రొల్చారం మండలంలో జోరందుకున్న మద్యం విక్రయాలు





నవతెలంగాణ- కొల్చారం

కూలి నాలి చేసుకునే సామాన్య ప్రజలు బెల్ట్ షాపులతో బెజారవుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు అయ్యాయి. బెల్ట్ షాపుల మూసివేతకు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కోరబోయిన మంజుల కాశీనాథ్ గత సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. కొల్చారం మండలంలో రెండు వైన్స్ షాపులు ఉన్నప్పటికీ వాణిజ్య వ్యాపార కేంద్రంగా వెలుగొందిన రంగంపేట పరిసర గ్రామాల్లో మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. దీంతో కూలి నాలి చేసుకునే సామాన్య ప్రజలు మద్యానికి బానిసై పచ్చని కుటుంబాల్లో చిచ్చు రేపుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వివిధ గ్రామాల మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ షాపుల యజమానులంతా ఒక్కటై బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. దీంతో సామాన్య ప్రజలు మద్యానికి బానిసై యువకులు సైతం చెడు అలవాట్లకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనంతటికి కారణం ఎక్సైజ్ అధికారులే తమకు అండగా ఉన్నారని వైన్స్ యజమానులే బహిరంగంగా చెప్తున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం విక్రయాలు సాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇష్టానుసారంగా మద్యం విక్రయాలు చేస్తూ యువతను మద్యానికి బానిసలు చేస్తున్నారు. దీంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. గ్రామాల్లో వీరి దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. బెల్ట్‌షాపుల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుందని పలువురు విమర్శిస్తున్నారు.

జోరుగా కల్తీ మద్యం

గ్రామాల్లో బెల్టు షాపుల్లో కల్తీ మద్యం విక్రయాలు సైతం జోరుగానే సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. మద్యం దుకాణాల్లో కొనుగోలు చేసి ఆ మద్యాన్ని కల్తీ చేసి మద్యం ప్రియులకు విక్రయిస్తున్నారు. బెల్టు షాపుల నిర్వాహకులు మద్యంలో స్పిరిట్ కలిపి కల్తీ చేస్తూ ఒక్కో బాటిల్‌ను నాలుగు బాటిళ్లలో నింపుతున్నట్లు సమాచారం. కల్తీ మద్యం సేవించి అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి నెలసరి మామూళ్లు తీసుకుంటున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, బెల్టు షాపులను మూసివేయించాలని పలువురు మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

బెల్ట్ షాపులు బంద్ చేయాలి



రాత్రి అయితే చాలు లొల్లి సురువైతుంది. ఇంట్లో నుంచి బయటికి పోతే ఎక్కడ ఏం జరుగుతుందో తెలువదు. మందు అమ్ముడు బంజేయాలని మస్తు సార్లు చెప్పినం అయినా పట్టించుకుంట లేరు. పోలీసులకు కూడా చెప్పినం ఎవ్వరు పట్టించుకుంటలేరు.

ఎలకుర్తి మహేష్, మాందాపూర్ గ్రామస్థుడు

ఎంత చెప్పినా అధికారులు పట్టించుకుంటలేరు



బెల్టు షాపులతో గ్రామంలో చాలా ఇబ్బంది ఏర్పడుతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. కూలీనాలి చేసుకునేటోల్లం మందు తాగి వచ్చి లొల్లి పెడుతుండ్రు అధికారులు స్పందించాలే.

తలారి అశోక్, మాందాపూర్ గ్రామస్థుడు

బీఆర్ఎస్‌కు బలం బలగం కార్యకర్తలే

- నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి





నవతెలంగాణ- కొల్చారం

బీఆర్ఎస్ పార్టీకి బలం బలగం కార్యకర్తలేనని ఆత్మీయ సమ్మేళన మెదక్ జిల్లా ఇంచార్జి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిలు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధిష్టానం ఆదేశాలమేరకు కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతంగా కొనసాగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మీయ సమ్మేళన మెదక్ జిల్లా ఇంచార్జి, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పార్టీలకతీతంగా ప్రతి గడపగడపకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు, కెసిఆర్ కిట్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, స్మశాన వాటికలు, మిషన్ భగీరథ, ప్రాజెక్టుల నిర్మాణాలు వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు మన ఊరు మనబడి, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఎల్లప్పుడూ ఆదరించాలని కోరారు. ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి, కౌడిపల్లి మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, సంగాయిపేట నవాజ్‌రెడ్డి, మండల నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యల పరిష్కారం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ డెస్క్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలు తీరుతాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో ఆదివారం ముత్యం రెడ్డి ఆశయ సాధనకై ఆత్మగౌరవ 46వ రోజు యాత్రలో భాగంగా గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం బీడీ కార్మికులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రుణమాఫీ, ఉద్యోగాల విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని, గ్యాస్ రూ.500కు అందిస్తామని, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం లబ్దిదారులకు రూ, 5 లక్షల ఇస్తామని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, పార్టీలు దొందు దొందేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతని, ప్రజల సమస్యలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని, మీరందరూ దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వడ్ల నవీన్, స్టాలిన్ నర్సింలు, కాశబోయిన శ్రీనివాస్, ఆగం, శ్రీనివాస్, ఆంజనేయులు, గాండ్ల రమేష్, అరుణ్ కుమార్, మేకల శీను, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-నిజాంపేట

భక్తిశ్రద్ధలకు నిదర్శనం రంజాన్ మాసం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని మసీదులో ఆదివారం ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేస్తారని, మత సమరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. ముందస్తుగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల పార్టీ అధ్యక్షుడు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు జిట్టి మారుతి, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, చింతల స్వామి, మధుసూదన్ రెడ్డి, నారా గౌడ్, మోహన్ రెడ్డి, మసూద్,యూత్ అధ్యక్షులు వినోద్, సులేమాన్, హబీబ్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్

పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో వేముల రవి(32) వ్యవసాయ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. వీరికి వంశపార్యంగా వచ్చిన ఇల్లు కూలిపోవడంతో మట్టి ఇల్లును పునర్నిర్మానం చేపట్టేందుకు ఆర్థిక స్తోమత లేక ఇల్లు నిర్మించుకోవడం ఎలా అని తీవ్ర మనస్థాపానికి గురై బుధవారం ఇంట్లో పురుగుల మందు సేవించాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం శుక్రవారం డిశ్చార్జి అయ్యారు. ఇంటికి వచ్చిన తర్వాత మళ్లీ కడుపులో నొప్పి వస్తుందని అనగా లక్ష్మక్క పల్లి ఆర్వీఎం ఆస్పత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం రవి మృతి చెందాడు. మృతుడి భార్య వేముల మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-కొల్చారం

ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. మృతుడి భార్య నర్సమ్మ తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన తిమ్మగళ్ళ సంజీవులు (41) గత కొంతకాలంగా కూలీ పని చేసుకునేవాడు. అయితే కొంత కాలంగా కూలీ పని లభించకపోవడంతో రోజు రోజుకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో కుటుంబ పోషణ భారం కావడంతో చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపం చెంది ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతునికి భార్య నర్సమ్మ, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ మేఘాల సంతోష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పేద ప్రజల పాలిట సీఎంఆర్ఎఫ్ చెక్కులు వరమని పెద్ద చికోడ్ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద చీకోడు గ్రామంలో ఆదివారం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ ఆధ్వర్యంలో నలుగురు లబ్దిదారులకు రూ.1,12,000ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తౌడ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంలా నిలుస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు గడ్డం శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంగరి ముత్తారెడ్డి, బొందన్నగారి మల్లేశం, కిషన్, శివ, శ్రీనివాస్, సురేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తెలంగాణలో సంక్షేమ పథకాలు



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ ఫలాలను చూచి ఓర్వలేకనే బిజెపి నాయకులు రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని బీఆర్ఎస్ సీనియర్ సిహెచ్.రాజేశ్వర్ రావు (రాజు రావు)అన్నారు. ఆదివారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ నిరుద్యోగ యువతతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు చెలగాటమాడుతున్నారన్నారు. రాష్ట్ర నిరుద్యోగ యువత బీజేపీ అరాచకాలను గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికార దాహానికి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పడం తథ్యమన్నారు. రైతు పక్షపాతిగా సిఎం రైతుబంధు, రైతుభీమా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మోడి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకురావటంతో అనేక మంది రైతులు మరణించారన్నారు. బీజేపీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మృతి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నారా గౌడ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



విలేజ్ హెల్పర్ మహేందర్‌కు అండగా ఉంటాం

- బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించిన ఎంపీ



నవతెలంగాణ-తొగుట

విద్యుత్ షాక్ మూలంగా ప్రమాదానికి గురైన బండారు పల్లికి చెందిన బుచ్చక్క మహేందర్‌కు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అండగా నిలుస్తున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాం రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాత్రి ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేందర్‌ను సర్పంచ్‌లు కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి, బొడ్డు నర్సింలుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగిన రోజు న వెంటనే స్పందించి ఎంపీ ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలిపారు. గ్రామ పంచాయతీ విద్యుత్ హెల్పర్‌గా అందరితో కలుపు గోలుగా ఉండే మహేందర్‌కు ఇలాంటి పరిస్థితి రావడం బాధాకరమన్నారు. మహేందర్‌కు మెరుగైన వైద్యంతో పాటు అన్ని రకాలుగా సహకారం అందిస్తామని ఎంపీ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు మంగ నర్సింలు, ధనుంజయ తదితరులు ఉన్నారు.

హెూమియో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో కోట మైసమ్మ గుడి దగ్గర ఆదివారం హంస హెూమియోపతి మెడికల్ కాలేజ్ హాస్పిటల్ రిసర్చ్ సెంటర్ వారు ఏర్పాటు చేసిన హెూమియోపతి శిబిరం విజయవంతమైందని కౌన్సిలర్ బొగ్గుల చందు, మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి, ఒకటో వార్డు అధ్యక్షులు బాకీ స్వామి, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ సంగపురం ఎల్లయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూమియో ఉచిత వైద్య శిబిరం ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని వారు చెప్పారు. ఆరోగ్య మహాభాగ్యం అని ఆరోగ్య మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటకూరి స్వామి పాములపర్తి స్వామి, నీరుడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ అవిర్భావ సభను విజయవంతం చేద్దాం



నవతెలంగాణ-రాయపోల్

సామాజిక న్యాయం, సామాజిక ప్రజాస్వామ్యం ఉమ్మడి లక్ష్యంగా సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆవిర్భవించిందని, ఈ నెల 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో జరిగే ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కోరారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో ఆవిర్భావ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో విధ్వంసానికి గురవుతున్న ప్రస్తుత భౌగోళిక తెలంగాలో ఎవరెంతమందో వారికంత వాటా నినాదంతో సకల జనుల అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ పునర్నిర్మాణానికి సామాజిక తెలంగాణా సాధనకై ప్రత్యామ్నాయ రాజకీయాల ద్వారా నిబద్ధత కలిగిన రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, ప్రగతీశీల నాయకులు, తెలంగాణ ఉద్యమ కారులు కలిసి సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందరికి విద్య, వైద్యం బిసి కుల గణన తదితర అంశాలపై చర్చ జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏప్రిల్ 11 న ఉదయం 11:00 గంటలకు జరిగే సభకు ముఖ్య అతిథి ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సూరజ్ మండల్, ఎస్.టి.పి.ఎఫ్ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ మురళి మనోహర్, కో చైర్మన్ ఆకునూరి మురళి, కన్వీనర్ బొంగు ప్రసాద్ గౌడ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులు, దళిత బహుజన సంఘాల ప్రతినిధులు, సామాజిక తెలంగాణ వాదులు ఈ ఆవిర్భావ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ర కార్యదర్శి పులి కల్పన, జిల్లా నాయకులు భీమ్ శేఖర్, పి.కిరణ్, ఎస్ఎస్ఎఫ్ నాయకులు శివకుమార్, దళిత సంఘాల నాయకులు రామచంద్రం, లక్ష్మణ్, ప్రశాంత్, కృష్ణ, నాగరాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సిద్ధంగా పండించిన ఆహార పదార్థాలను తీసుకోవాలి

- దాక్టర్ స్వామి



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రకృతి సిద్ధంగా పండించిన ఆహార పదార్థాలను తీసుకోవాలనీ డాక్టర్ స్వామి సూచించారు. జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాసమహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో వ్యాస మహర్షి యోగా సెంటర్‌లో నిర్వహించబడుతున్న బాల బాలికల యోగా శిక్షణ కార్యక్రమం సందర్భంగా ప్రముఖ వైద్యులు, ప్రకృతి ప్రేమికులు డాక్టర్ స్వామి, ఇరుకోడు మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ నాగరాజులు సందర్శించి మాట్లాడారు. విద్యార్థులందరికీ భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు తోట సతీష్, సంధ్య, భగవద్గీత ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, యోగ సభ్యులు సాయి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని సలాఖపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గూడ కిషన్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో పార్టీ సభ్యత్వం ప్రమాద బీమా రూ.2 లక్షల చెక్కును అతని భార్య గూడ అంజలికి జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండల ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, సర్పంచుల ఫోరం మద్దూరు మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చేర్యాల మున్సిపల్ వైస్ ఛైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మద్దూరు మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మంత్రిని కలిసిన బంజారా నాయకులు



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట నియోజకవర్గానికి బంజారా భవనం మంజూరు చేసినందుకు మంత్రి తన్నీరు హరీష్ రావును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సిద్దిపేటలో మంత్రి క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గంలోని బంజారా సోదరులు కలిసి తలపాగా పెట్టి శాలువాతో సన్మానం చేశారు. బంజారా భవనం మంజూరు చేసి, నిధులు కేటాయించినందుగాను సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు బంజారా సోదరులు ఎల్లప్పుడు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి నాయక్, మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు, డైరెక్టర్లు, బంజారా ఉద్యోగులు, నంగునూరు మండలం జేపీ తండా, ఊర తండా, సీతారాం తాండ, సిద్దిపేట బంజారా సోదరులు, కుల పెద్ద మనుషులు యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అలయన్స్ సిద్దిపేట జిల్లా గవర్నర్‌గా సోమ వనజ

నవ తెలంగాణ-సిద్దిపేట



అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ వైజాగ్‌లో జరగగా జిల్లా అధ్యక్షురాలుగా సోమ వనజ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి వైస్ గవర్నర్‌గా చకిలం బాలాచంద్రం, రెండవ వైస్ గవర్నర్‌గా సోమశివకుమార్, పెద్ది రామచంద్రం ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నూతన కమిటీకి అలయన్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు శుభాకాంక్షలు తెలిపారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

- దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం అవతరించింది
- మాజీ ప్రభుత్వ విప్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెదక్ డెస్క్

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ చేస్తున్న అభివృద్ధితో తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతున్నదని మాజీ ప్రభుత్వ విప్, గజ్వేల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బోడకంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు అన్నారు. ప్రభుత్వ పథకాలు ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీపై దుష్పచారం చేస్తున్నారన్నారు. వర్గల్ మండలంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుల ఇర్రి వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ బాలమల్లు ఏర్పాటు చేసిన మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలమే కార్యకర్తలు ఏ ఒక్క కార్యకర్తకు బాధ కలిగినా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలు చివరి రక్తం బొట్టు వరకు కార్యకర్తల ముఖంలో చిరునవ్వు కోసం పార్టీ ఎప్పుడు పనిచేస్తుందని వారు తెలిపారు. మనమందరం కేసీఆర్ బలగమని ఐకమత్యంగా ఉండి బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు. ఎంతో మంది సిఎం, పిఎంలు వచ్చారు పోయారే తప్ప మనకోసం చేసింది ఒక్కరేనని అయన కేసీఆర్ మాత్రమేనన్నారు. తెలంగాణ రాక ముందు మన పరిస్థితులు ఎలా ఉండేవో ఆలోచించుకోవాలన్నారు. సమైక్య పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. తాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద యుద్ధాలు చేసిన రోజులు చూసామని వెల్లడించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కరెంట్, తాగునీటి ఇబ్బందిలేకుండా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా తెలంగాణలో ఏ పథకం అమలుచేసినా అది ఒక చరిత్ర అన్నారు. తెలంగాణ వస్తే ఏమొచ్చిందో గుర్తుచేసేందుకే ఆత్మీయ సమ్మేళనాలు అన్నారు. ప్రజలు ఆశించిన దానికన్న, ఊహించని దానికన్నా ఎక్కువ అభివృద్ధి చేసి చూయించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ భూమిరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్, ఎంపీపీ లత రమేష్, ప్యాక్స్ చైర్మన్ ఇర్రి రామకృష్ణ రెడ్డి, యూత్ అధ్యక్షుడు నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో 'బలగం' ప్రదర్శన

నవతెలంగాణ-మర్కుక్



మానవ సంబంధాలకు ప్రతిరూపంగా దర్శకుడు వెల్దండ వేణు దర్శకత్వంలో రూపొందించిన సినిమా బలగం సినిమా అని గంగాపూర్-యూసుప్‌ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని యూసుప్ ఖాన్ పల్లిలో బలగం సినిమా ప్రదర్శన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గడ్డంప్రసాద్ సౌజన్యంతో బలగం సినిమా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలగం చిత్రం మానవ సంబంధాల మీద అద్భుతమైన కథనంతో ఉన్నత విలువలతో కూడిన చిత్రమని, తెలంగాణ యాస, భాషలో నిర్మించిన చిత్రం బలగం సినిమా అన్నారు. మానవ విలువలు మరిచి, స్వార్థంతో, ద్వేషాలతో చిన్న చిన్న గొడవలకు దూరం అవుతున్న బంధాలకు కనువిప్పు కలిగిస్తున్న సినిమా బలగం సినిమా అని అన్నా రు. గ్రామంలో విలువలు మరిచి దూరం అవుతున్న కుటుం బాలలో కనువిప్పు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాల్గొన్నారు.



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో బలగం సినిమా ప్రదర్శించినట్లు గ్రామ సర్పంచ్ వంగ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పల్లె జీవనానికి అద్దం పట్టే విధంగా తెరకెక్కిందన్నారు. మంచి చిత్రాన్ని గ్రామ ప్రజలను ఒక్క దగ్గర చేర్చి మళ్ళీ ఒక్కసారి బందాలు బంధుత్వాలు అనేవి అప్పుడు ఎలా ఉన్నవి ఇప్పుడు ఎలా ఉన్నవి అని గుర్తు చేసుకునేలా చేశారన్నారు. ఈ బలగం చిత్రం ద్వారా మళ్ళీ ఒక్కసారి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం సరికాదు

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



నవతెలంగాణ-దౌల్తాబాద్

ప్రజలందరి కోసం జీవితాన్ని త్యాగం చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును అడ్డుకుంటే సహించేది లేదని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆదివారం హెచ్చరించారు. దౌల్తాబాద్ మండలం పరిధిలోని మహ్మదషాపూర్ గ్రామపంచాయతి ముందు అంబేద్కర్ విగ్రహం పెట్టకుండా అడ్డుకోవడాన్ని నిరసిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఛలో మహ్మదాషాపూర్ నిర్వహించి గ్రామ పంచాయితీ ముందు బైఠాయించారు. అడ్డుకున్న చోటె గద్దె నిర్మాణం చేశారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో రాష్ట్రనూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి 125 అడుగుల విగ్రహం పేడుతుంటె మహమ్మదషాపూర్‌లో అంబేద్కర్ విగ్రహన్ని పెట్టకుండా అడ్డుకుంటు తమ అగ్రకుల అహంకారాన్ని ప్రదర్శించడం సిగ్గు చేటన్నారు. అంబేద్కర్‌కు పోటీగా అంజనేయుడి విగ్రహం పెడతామని అగ్రకులాలు అభ్యంతరం చెప్పడాన్ని మానుకోవాలన్నారు. అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటును అడ్డుకుంటు కుల విషాన్ని చిమ్ముతున్న వారిపై దేశ ద్రోహం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాల్సి వస్తాదని డిమాండ్ చేశారు. బీసీల కోసం రాజ్యంగంలో ఆర్టికల్ 340 ద్వారా రిజర్వేషన్ అమలు చేసిన విషయాన్ని బీసీలు మరిచి పొయి అగ్ర కులాలతో కలిసి అంబేద్కర్ విగ్రహం ఎర్పాటును అడ్డుకోవడం మంచిది కాదని హితువు పలికారు .టియంఆర్ పిఎస్ రాష్ట్ర నాయకులు డప్పు శివరాజ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ, బిసిలు కలిసి కట్టుగా వుండాలన్నారు.భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకులు శివకుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమించాలన్నారు. డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం అంబేద్కర్ కేంద్ర న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. దేవుడు, దయ్యం వాస్తు అంతా మూఢ నమ్మకమని అంబేద్కర్ చాటాడన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ దుబ్బాక అసెంబ్లీ అధ్యక్షుడు జింక స్వామి, కార్యదర్శి బొల్లం రాజేష్, స్వామి, యంఆర్పి ఎస్‌టిఎస్ జిల్లా కార్యదర్శి బాలిగాలి కృష్ణ, జంగపల్లి సాయిలు, దళిత నాయకులు గజ్వేల్ రామచంద్రం, డీబీఎఫ్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్, పి.కిరణ్,గ్రామ మహిళలు ల తమ ఆట పాట ద్వారా నిరసన వ్యక్తం చేశారు. పోలీసుల సమక్షంలో దళిత నాయకులు గ్రామస్తులతో జరిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

వడ్డీలేని రుణాల పత్రాలు పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని సర్పంచ్ గ్రామ పినకేశి శ్రీనివాస్ రెడ్డి, బెంద్రం కమలాకర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం నంగునూరు మండల పరిధిలోని ఆంక్షాపూర్, ముంద్రాయి గ్రామ సమైఖ్య కార్యాలయాల్లో మహిళలకు వడ్డీలేని రుణాల పత్రాలను అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి వడ్డీలు తిరిగి పొదుపు సంఘాల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మహిళలు తీసుకొన్న రుణాలకు ఆదాయం వచ్చే కార్యక్రమాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు శ్రీనివాస్, లింగం, విఓఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధికి సీఎం ప్రత్యేక దృష్టి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులు కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో వార్డులో సీసీ రోడ్లకు కాలనీ వాసులతో కలిసి భూమి పూజ చేశారు. గత మూడు సంవత్సరాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్‌లో అభివృద్ధికి డోకా లేదని నిధులు మంజూరు చేశారని ఆయన అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధి కృషి చేయాలని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అండర్ డ్రైనేజీ పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.100 కోట్లు మంజూరు చేయగా పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. అంతే కాకుండా సిసి రోడ్లకు మరో రూ.23 కోట్లు మంజూరు చేశారని దీని ద్వారా అన్ని వార్డులో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 20వ వార్డుల్లో సీసీ రోడ్లు నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన నిధుల ద్వారా అభివృద్ధి చేపడుతుపాకపమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్, మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవాజ్ మేరా తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని అచ్చుమాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు జాలపల్లి శంకరయ్య, లక్ష్మణ్ గారి తల్లి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని పలువురు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ ఆదేశానుసారం మృతుల కుటుంబాలను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబానికి పార్టీ తరపున అండగా ఎంపీ ఉంటారని భరోసా కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పర్స సత్యం, గ్రామ ఉప సర్పంచ్ పరస దేవరాజ్, గ్రామ సీనియర్ నాయకులు సోమారపు స్వామి, బత్తుల ఎల్లం, బాలమల్లు, జాలపల్లి రామచంద్రం, సంపతి రాజేందర్, దుబ్బ రాజయ్య, సోమారపు ఎల్లం, పరస వెంకటయ్య, జాలపల్లి పోచయ్య, చేర్యపూర్ నాంపల్లి, బిమరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తర్వలో టైల్స్, గ్రానైట్ మెగాషోరూం ప్రారంభం

- ప్రొప్రైటర్ రవి జైన్



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని కుకునూర్ పల్లిలో త్వరలో నూతన టైల్స్, గ్రానై ట్స్ హెూల్ సేల్ అవుట్ లైట్ షోరూం ప్రారంభించనున్నట్లు ప్రొప్రైటర్ రవి జైన్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన మర్కుక్ ప్రజాప్రతినిధులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల పరిచయ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశమన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుకునూరుపల్లిలో నూతన టైల్స్, గ్రానైట్స్ హెూల్ సేల్ అవుట్ లైట్ షోరూంను ప్రారబిస్తున్నామని తెలిపారు. సరసరమైన, హెూల్ సెల్ ధరలకు టైల్స్, గ్రానైట్స్ లభించను న్నాయన్నారు. ఈ అవకాశాన్ని గజ్వేల్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రంయాదవ్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బీఆర్ఎస్ మర్కుక్ బీసి సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, వర్గల్ జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్, దామరకుంట ఎంపిటిసి కృష్ణ యాదవ్, కొత్త శ్రీనివాసరెడ్డి, భూకల మల్లేశం, కానుగంటి రాజిరెడ్డి జగదేవపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు ముదిరాజ్, మండల కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, మండల యువజన ప్రధాన కార్యదర్శులు, తీగుళ్ల బాలకిషన్ ముదిరాజ్, చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్, బోయిని నర్సింలు, బాలు పిజె, కె.మహేష్,బి.మహేష్ యాదవ్, పి.రమేష్, తదితరులున్నారు.

భర్తపై పోరాటం చేస్తున్న మహిళకు కౌన్సిలింగ్ నిర్వహించిన పోలీసులు



నవతెలంగాణ-మద్దూరు

అదనపు కట్నం కోసం తనను తన కొడుకును బీజేపీ సైనిక సేవాదళ్ అధ్యక్షుడు బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి వేధింపులకు గురి చేస్తూ తమను పట్టించుకోవడం లేదని తనకు న్యాయం చేయాలని ఐదు రోజులుగా భర్త ఇంటి ముందు నిరసన వ్యక్తం చేస్తున్న బద్దిపడగ అంజలికి చేర్యాల సిఐ సత్యనారాయణ రెడ్డి మహిళా జిల్లా అధికారి దుర్గా స్నేహిత కౌన్సిలింగ్ మెంబర్ వసంత మద్దూరు ఎస్సై నారాయణలు శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించారు. అంజలికి న్యాయం కావాలంటే చట్టపరంగా పోరాడాలని ఇంటి వద్ద ఇలా నిరసన వ్యక్తం చేయడం సరైనది కాదని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నిరసనను విరమించుకోవాలని సూచించారు.

వార్డు ప్రజల సహకారంతో అభివృద్ధి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఆరో వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు వార్డు ప్రజల సహకారంతో విజయవంతంగా ముందుకు వెళుతున్నట్లు ఆరో వార్డు కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ అన్నారు. ఆదివారం వార్డులో సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వార్డు ప్రజలు తనకు ఎంతో సహకరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆమె చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ఉండడం తాము చేసుకున్న అదృష్టమని ఆమె పేర్కొన్నారు. నిధుల కొరత లేదని అభివృద్ధితో ముందుకు వెళుతున్న మన్నారు. వార్డుకు మరిన్ని నిధులు అవసరమని ఆమె పేర్కొన్నారు. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టితో వార్డు అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేస్తున్నారని ఆమె అన్నారు. ప్రభుత్వం ప్రతి కార్యక్రమం వార్డు ప్రజల సహకారంతో విజయవంతంగా జరుగుతుందన్నారు. వార్డులో సీసీ రోడ్లు మురికి కాలువు వెంటనే పూర్తి చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుంటుక శ్రీనివాస్, మైనార్టీ నాయకులు వజీర్ ఖాన్, వహీద్, రఫిక్, రహీం, సంతోష్, బాలయ్య తదితరులు ఉన్నారు.

ఎంపీపీపై అసత్య ఆరోపణలు మానుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

బీజేపీ సైనిక్ దళ్ అధ్యక్షుడు బద్దిపడగ శ్రీనివాసరెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన సందర్భంగా బీఆర్ఎస్ దూళ్మిట్ట మండల యూత్ అధ్యక్షుడు బడుగు సాయిలు మాట్లాడుతూ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డిపై బీజేపీ నాయకుడు బద్దిపడగ శ్రీనివాసరెడ్డి గత కొద్ది రోజులుగా అసత్య ఆరోపణలు చేస్తున్నాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మద్దూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

కత్తి కార్తిక గౌడ్ అనుచరులు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌కు చెందిన తుమ్మల రాజమణి ఆత్మహత్య చేసుకొని మరణించారు. ఈ విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ఆమె అనుచరులు రూ 5000ల ఆర్థిక సహాయం అందించారు. అదే మాదిరిగా సూరంపల్లి గ్రామానికి చెందిన బొల్లం సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం రూ.3500 నగదును అందించారు. బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముబారస్‌పూర్ ఎంపీటీసీ తిరుపతి యాదవ్, పిల్లలమర్రి కర్నల శ్రీనివాసరావు , తుమ్మల గణేష్ , గొల్ల మల్లేశం, ఐరెని సాయితేజ గౌడ్ పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్స్‌ను అభినందించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక పట్టణానికి చెందిన విద్యార్థినీలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం దుబ్బాక మండలం హబ్సీపూర్ గ్రామ శివారులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల గోవాలో జరిగిన ఏషియన్ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ కరాటే పోటీల్లో సత్తా చాటిన మనస్విని, సుంకోజి అక్షయ, ఎంగారి వర్షిణిలను చెరుకు శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరాటే శారీరక , మానసిక స్థైర్యాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందన్నారు.అమ్మాయిలు అన్ని రంగాల్లో ముందుండాలని ముందు ముందు ఎక్కడ పోటీలు జరిగిన కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ఉంటుందనీ అన్నారు. అంతక ముందు చిన్నారుల నైపుణ్యాన్ని గుర్తించి శిక్షణ ఇస్తున్న మాస్టర్ బురాని శ్రీకాంత్‌ని వారు అభినందించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు నర్మెట ఏసు రెడ్డి, మండల ఇన్చార్జ్ కొంగరి రవి, యూత్ అధ్యక్షులు ఆకుల భరత్, మట్ట కిషన్ రెడ్డి, ఇస్తారిగల్ల మల్లేశం, మంద శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్ రెడ్డి, బాస మధు, రమేష్ గౌడ్ ,డిపి పరశురాములు, తోట్ల చంద్రం, గోరింటల రామిరెడ్డి ,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో ....

దీక్షలకు దిగనున్న విశ్రాంతి ఉద్యోగులు

- నగదు రహిత వైద్యచికిత్సలకు అవకాశం కల్పించాలి
- రీయంబర్స్మెంట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేట

విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన దీక్షలకు విశ్రాంతి ఉద్యోగులు దిగనున్నారు. రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు కుటుంబ సభ్యులతో గడపాల్సిన సమయంలో గత నాలుగు సంవత్సరాలుగా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని, సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ల ముందు నిరసన దీక్షకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయము 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విశ్రాంత ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన దీక్ష నిర్వహించి, రాష్ట్రస్థాయిలో అపరిష్కృత సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రికి, జాతీయస్థాయిలో గల సమస్యలను భారత ప్రధాన మంత్రికి జిల్లా కలెక్టర్ల ద్వారా మెమొరాండం రూపంలో అందించనున్నారు.

నగదు రహిత వైద్యచికిత్సలు కావాలి

2018 పి.ఆర్.సి అడిషనల్ క్వాంటంతో కొంత సంతోషపడినప్పటికీ, గత నాలుగు సంవత్సరాలుగా మిగిలిన సమస్యల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడమే కాక, కొత్త సమస్యల సృష్టికి శ్రీకారం చుట్టారని విశ్రాంతి ఉద్యోగుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్షనర్ల ఆరోగ్య పరిరక్షణలో పేరుకు మాత్రమే ఈ హెచ్ ఎస్ కార్డులు జారీ చేయబడి నగదు రహిత వైద్యచికిత్సలకు నోచుకోక, వృద్ధాప్యంలో పలు వ్యాధులతో బాధపడుతున్నామని, వైద్యం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందనీ, 11వ పి.ఆర్.సి సూచించినట్లుగా మూలపెన్షన్ నుంచి ఒక శాతం మినహాయించి వైద్య సదుపాయం పూర్తిస్థాయిలో నగదు రహిత వైద్యచికిత్సలు అందించాలని కోరుతున్నారు. నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వాలను కోరుతున్నా సమస్య పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీయంబర్స్మెంట్ బిల్లులు నెలల తరబడి వివిధ కార్యాలయాలలో మగ్గి, ఈ-కుబేరులో నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని, పెన్షనర్లకు ఇదొక ప్రధాన సమస్యగా మారిందని చెబుతున్నారు. మారుతున్న ధరల సూచికల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న డి.ఏ.లకు అనుగుణంగా తమకు రావలసిన మూడు డి.ఆర్.లు (2022 జనవరి, 2022 జులై, జనవరి 2023) రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాల్సి ఉన్నదనీ, 2023 జూలై 1 నుంచి రెండవ పి.ఆర్.సి. అమలు చేయవలసి వున్నదనీ, పెన్షన్ కమ్యుటేషన్ మినహాయింపు 15 సంవత్సరాలకు బదులుగా 12 సంవత్సరాలకే పరిమితం చేయాలని కోరుతున్నారు. ప్రతినెల మొదటి తేదీన రావలసిన పెన్షన్లు ఎప్పుడు వస్తాయో తెలియక ప్రతిరోజు బ్యాంకుల చుట్టూ తిరగవలసి రావడమే గాక మొదటి వారంలో చేసే అత్యవసర చెల్లింపుల కొరకు పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. పెరిగిన పెన్షన్, వివిధ బకాయిలు మునుపెన్నడూ లేని విధంగా ఏక మొత్తంలో కాకుండా వాయిదాల రూపంలో చెల్లించడం పట్ల పెన్షనర్లు మనస్థాపానికి గురి అవుతున్నారు. చివరికి దహన సంస్కారానికి ఇచ్చే మొత్తం కూడా నెలల తరబడి జాప్యం జరుగుతున్నదనీ, సమస్యలు పరిష్కారం కోసమే నిరసన దీక్ష చేపట్టనున్నట్లు విశ్రాంతి ఉద్యోగులు చెబుతున్నారు. పెన్షనర్లకు ఆదాయపు పన్ను మినహాయింపు, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించుట, రైల్వేలలో వయోవృద్ధులకు రాయితీలు పునరుద్ధరించుట వంటి పలు అంశాల పైన ప్రధానమంత్రికి ప్రతి జిల్లా నుంచి మెమొరాండంను అందించడానికి సిద్ధమవుతున్నారు.

విశ్రాంతి ఉద్యోగులను ప్రభుత్వాలు పట్టించుకోవాలి

అమ్మన చంద్రారెడ్డి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు



విశ్రాంతి ఉద్యోగులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవాలి. నగదు రహిత వైద్య సేవలను అందించాలి. ప్రతి నెల మొదటి వారంలో జీతాలను అందించాలి. ఆదాయపు పన్ను లో మినహాయింపు ఇవ్వాలి. రియంబర్స్మెంట్ బిల్లులను వెంటవెంటనే విడుదల చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలి.

నియోజకవర్గంలో 12 నుంచి ఇఫ్తార్ విందులు

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఆదివారం గజ్వేల్‌లో సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జగదేవపూర్ మండలం 12వ తేదీన, ములుగు మండలం 13న, కుకునూరుపల్లి 16న, కొండపాక 17న, తూప్రాన్ మండలం 18న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా మనోహరాబాద్ మండలం 19న వర్గల్ మండలం 20న గజ్వేల్ మండలం 21న ఇఫ్తార్ విందులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలపై ముస్లిం మైనార్టీ నాయకులతో చర్చించినట్లు ఆయన చెప్పారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ ఇఫ్తార్ విందు అన్నారు. రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అన్నారు. సర్వమత సారం ఒకటేనని మనుషులంతా సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలి, గజ్వేల్ పట్టణ నవాజ్ మీరా, మండల కో ఆప్షన్ సభ్యులు ఫరూఖ్ ఇక్బాల్, సలీం, అహ్మద్, అబ్దుల్, వాజిద్, జహంగీర్ ఖాజా, జగదేపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పానుగట్ల శ్రీనివాస్ గౌడ్, కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ తదతరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య



నవ తెలంగాణ-మెదక్ డెస్క్

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబాన్ని డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. ఆదివారం అక్బరుపేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామానికి చెందిన అబ్బుల నరేష్ గౌడ్ భార్య లిఖిత(25) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో గతరాత్రి చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలిసిన వెంకటయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేసి, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. వెంకటయ్యతో పాటు ఉప సర్పంచ్ వడ్ల ప్రభాకర్ ఎంపిటిసి ఉమారాని-బాలాగౌడ్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్ నందాల కిషన్ దోమకొండ నరేష్ ఉన్నారు.

బాధిత కుటుంబానికిఆర్థిక సహాయం



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి నరసవ్వ క్యాన్సర్ వ్యాధితో మృతి చెందారు. ఆమె కుటుంబానికి నిజాంపేట మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ రూ.5000ల ఆర్థిక సహాయాన్ని ఆయన అనుచరుల ద్వారా అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన పిట్టల వెంకటయ్య కడు పేదరికంతో చనిపోవడంతో అతని కుటుంబానికి నీలం తిరుపతి, దశదినకర్మ నిమిత్తం ఒక క్వింటాలు బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నీలం తిరుపతి, ఉప సర్పంచ్ సంజీవులు, ఎం బాబు , షబ్బీర్, రవి, రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ బాటలో నడవాలి



నవ తెలంగాణ-మెదక్ డెస్క్

అక్కన్నపేట మండలం అంతక పేట గ్రామంలో గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అని అన్నారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, అంబేద్కర్ సభ అధ్యక్షులు గుజ్జుల వెంకటేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రాయకుంట రాజమౌళి, గ్రామ సర్పంచ్ లావణ్య రాజిరెడ్డి, ఎంపీటీసీ రజిత శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీ బిలు నాయక్, జడ్పిటిసి భూక్యమంగా, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, ఎంపీడీవో దమ్ము రాము, అడిషనల్ డీసీపీ మహేందర్, ఎక్సైజ్ సూపరిండెంట్ సావుల నవీన్ చందు, ఎస్ఐ వివేక్, మాజీ సర్పంచ్ కొయ్యడ కొమురయ్య, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు మేదిని నరసయ్య, గౌరవ ఉపాధ్యక్షులు రాయకుంట వెంకటరాజ్యం, రాయికుంట కిరణ్ కుమార్ ,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చౌటపల్లిని హుస్నాబాద్‌లో కలపాలి



నవ తెలంగాణ-మెదక్ డెస్క్ : అక్కన్నపేట మండలంలో ఉన్నటువంటి చౌటపల్లి గ్రామాన్ని హుస్నాబాద్ మండలంలో కలపాలని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌కు గ్రామ సర్పంచ్ గద్దల రమేష్ ఆదివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవెల్లి, కేశవాపూర్, జనగామ, రేగొండ గ్రామాలను ఏ విధంగా అయితే హుస్నాబాద్ మండలంలో కలిపారో మా గ్రామాన్ని కూడా కలపాలని కోరారు. హుస్నాబాద్‌లో కలిపిన నాలుగు గ్రామాల కంటే మా గ్రామం ఇంకా దగ్గరగా ఉంటుందని వివరించారు. కాబట్టి ఎమ్మెల్యే పునరాలోచించి హుస్నాబాద్‌లో విలీనం చేయాలని కోరారు.